# చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎలగందుల రమణ, వేదికపై వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ వసంత, సీనియర్ నేత మనోహర్‌రెడ్డి

- ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలి
- అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటా వివరించాలి
- కార్యకర్తలకు ఎమ్మెల్సీ రమణ పిలుపు
- మేడిపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం
- హాజరైన జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, సీనియర్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి

మేడిపల్లి, అక్టోబర్ 13 : ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని, చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ ఎలగందుల రమణ పిలుపునిచ్చారు. అందుకోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మేడిపల్లిలోని పీఎన్ఆర్ గార్డెన్‌లో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి ఎమ్మెల్సీ ఎలగందుల రమణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గడిచిన తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ అభివృద్ధిని పరుగులు పెట్టించారని, దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా నిలిపారని కొనియాడారు. అన్ని వర్గాల సంక్షేమం తపిస్తూ వెలుగులు నింపుతున్నారని చెప్పారు. స్వరాష్ట్రంలో వ్యవసాయం పండుగలా మారిందని, రైతులు సంబురంగా సాగు చేసుకుంటారని చెప్పారు. సాగునీరు, 24గంటల కరెంట్‌తో భూములు సస్యశ్యామలంగా మారాయన్నారు. 2014కు ముందు భూముల ధరలు, కరెంట్ ఏ విధంగా ఉన్నాయో..? సీఎం కేసీఆర్ నాయకత్వంలో సాధించుకున్న రాష్ట్రంలో భూముల ధరలు, కరెంట్ ఏ విధంగా ఉన్నాయో..? ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలతో మమేకమై అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలని, సైనికుల్లా పనిచేసి గులాబీ జెండాను మరోసారి ఎగురవేయాలని సూచించారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక పథాలు తెచ్చి అమలు చేస్తున్నారని కొనియాడారు. పల్లె ప్రగతితో గ్రామాలు సస్యశ్యామలయ్యాయని తెలిపారు. కేంద్రం రాష్ట్రానికి ఒక్క పైసా ఇవ్వడం లేదని, అయినా మన రాష్ట్రం దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు. దీనిపై గ్రామాల్లో చర్చ జరపాలని, చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం చల్మెడకు లింగంపేట రైతులు నాగలిని, కమ్మరిపేటకు చెందిన గొల్ల, కుర్మలు మేక పిల్లను బహూకరించారు. లింగంపేట సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, గ్రామస్తులు టీ షర్టులపై సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఫొటోలతో ప్రత్యేకాకర్షణగా నిలిచారు. మేడిపల్లికి చెందిన అంధుడు తురుపాటి రవి సమావేశానికి వచ్చి, చల్మెడను గెలిపించాలని కోరుతూ పాట పాడి అందరినీ ఆకట్టున్నాడు. అనంతరం గోవిందారం, లింగంపేట, కమ్మరిపేట గ్రామాలకు చెందిన వంద మంది బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, సర్పంచులు ద్యావనపెల్లి అభిలాష్, ఈర్నాల సంపత్‌కుమార్, గడ్డం నారాయణరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, ఎంపీటీసీలు మకిలి దాస్, పల్లి అర్జున్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉదగిరి రమ్య, రిటైర్డ్ నీటిపారుదల శాఖ సీఈ ఉప్పులూటి గోవిందరావు, ఆర్‌బీఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు కాటిపెల్లి శ్రీపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మిట్టపెల్లి భూమారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు అంగడి ఆనందరావు, రావు శ్రీనివాస్‌రావు, వెల్మ నవీన్ రెడ్డి, పన్నాల రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

**నాయకులను నడిపించే శక్తి కార్యకర్తలదే**



వేములవాడ నియోజకవర్గానికి సాగునీరందించి బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే. నాడు సీఎంగా ఉన్న కిరణ్‌కుమార్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కరెంట్ లేక అంధకారమవుతుందని హేళనచేశారు. కానీ, నేడు సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ ఉత్పత్తిని 20వేల మెగావాట్లకు పెంచి, 24గంటలు కరెంట్ ఇస్తున్నారు. గడపగడపకూ సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, అందిస్తున్న ఫలాలను ఇంటింటా వివరించాలి. నాయకులను నడిపించే శక్తి కార్యకర్తలదే. కేసీఆర్ ను మూడోసారి సీఎం చేయాలి. మీ మధ్యన ఉం డే నన్ను భారీ మెజార్టీతో గెలిపించా లి. ఎమ్మెల్యే గెలిచిన సంవత్సరంలోనే మోత్కురావుపేట నుంచి చందుర్తి వరకు రోడ్డును పూర్తి చేయిస్తా. వరద కాలువ ఎత్తుపోతల ద్వారా మేడిపల్లి, కథలాపూర్ మండలాలు సస్యశ్యామలం చేస్తా.

*- చల్మెడ లక్ష్మీనరసింహారావు, వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి*

# నేను మీ బిడ్డను ఏ కష్టమొచ్చినా ఆదుకుంటా



మానాలలో చొప్పదండి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు తిలకం దిద్దుతున్న మహిళలు

- మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి
- చొప్పదండిని మరింత అభివృద్ధి చేస్తా
- చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- మల్యాల మండలంలో విస్తృత ప్రచారం

మల్యాల, అక్టోబర్ 13 : 'నేను స్థానికుడిని. మీ బిడ్డను. మీకు ఏ కష్టమొచ్చినా ఆదుకుంటా. మీ సమస్యను పరిష్కరిస్తా. మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే చొప్పదండి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా' చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన మల్యాల మండలంలోని మ్యాడంపల్లి, మానాల, తక్కళ్లపల్లి, తాటిపల్లి, లంబాడిపల్లి, సర్వాపూర్, గుడిపేట గ్రామాల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా డప్పుచప్పుళ్లు, ఒగ్గు కళాకారుల నృత్యాల మధ్య ప్రజలు స్వాగతం పలుకగా, ఎమ్మెల్యే రవిశంకర్ ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి తనని గెలిపించాలని అభ్యర్థించారు. ఆయాచోట్ల ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో పోటీ చేసే చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థులెవరూ ఈ ప్రాంతం వాళ్లు కాదని, వాళ్లకు ప్రజా సమస్యలపై అవగాహనే లేదని విమర్శించారు. ఇప్పుడు కల్లబొల్లి కబుర్లు చెప్పేందుకు గ్రామాలకు వస్తున్నారని, వారి మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. మీకు 3 గంటలు కరెంటిచ్చే కాంగ్రెసోళ్లు కావాలో..? 24గంటలిచ్చే బీఆర్ఎస్ వాళ్లు కావాలో..? ఆలోచించుకోవాలని సూచించారు. తనది ఇదే నియోజకవర్గమని, స్థానికుడిగా ఈ ప్రాంత సమస్యలపై పూర్తి అవగాహన ఉందని స్పష్టంచేశారు. ఇప్పటికే ఒక్కో పంచాయతీకి ₹50 లక్షలకు తగ్గకుండా ప్రభుత్వ పరంగా నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరించామని చెప్పారు. ఇంకా ఏమైనా సమస్యలున్నా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని, ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉందని, తర్వాత పూర్తి చేస్తామని చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని, తొమ్మిదేళ్ల క్రితం ఎలా ఉన్నది? ఇప్పుడెలా ఉన్నది? ఓ సారి ఆలోచించాలని సూచించారు. నాడు కరువునేలగా ఉన్న చొప్పదండి నియోజకవర్గం ఇప్పుడు ప్రాజెక్టులు, 24గంటల కరెంట్‌తో సస్యశ్యామలంగా మారి, పంటలు సమృద్ధిగా పండుతున్నాయన్నారు. అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కొండగట్టు క్షేత్రాన్ని యాదాద్రి, తిరుమల తరహాలో మరింత అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. ఆయన వెంట మల్యాల జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్ రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ మెంబర్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి
- ఎంసీఎంసీ, మీడియా, ఫిర్యాదుల కేంద్రాలు ప్రారంభం

కలెక్టరేట్, అక్టోబర్ 13: అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. శుక్రవారం ఆయన సమీకృత కలెక్టరేట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫిర్యాదుల కేంద్రం, ఎంసీఎంసీ, మీడియా సెంటర్లను అదనపు కలెక్టర్ ఎన్‌ఖీమ్యానాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. సీ-విజిల్ ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరించాలన్నారు. డబ్బు, మద్యం పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే వెంటనే క్షేత్ర స్థాయిలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లను అప్రమత్తం చేయాలన్నారు.

**ప్రకటనలు, ప్రచారాలపై నిఘా పెట్టాలి**

ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలు, ప్రచారాలపై గట్టి నిఘా పెట్టాలని మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) సభ్యులకు కలెక్టర్ సూచించారు. పత్రికలు, టెలివిజన్ల ద్వారా ప్రసారమయ్యే వార్తలు, ప్రకటనలను తనిఖీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్‌కుమార్, డీపీఆర్వో మామిండ్ల దశరథం, కార్మిక అధికారి రఫీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డా వినోద్, సీపీవో పీబీ శ్రీనివాసచారి, ఏవో రామిరెడ్డి పాల్గొన్నారు.



ఫిర్యాదుల కేంద్రంలో అధికారులు సిబ్బందికి సూచనలు చేస్తున్న కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, పక్కన ఎంపీపీ మానస, ఏఎంసీ చైర్‌పర్సన్ సరస్వతి, తదితరులు

# సీఎం సభను సక్సెస్ చేద్దాం

- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 13: జిల్లా కేంద్రంలో నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు వేలాది మందితో తరలివెళ్లి విజయవంతం చేద్దామని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం తంగళ్లపల్లిలోనీ బీఆర్ఎస్ కార్యాలయంలో మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై, మాట్లాడారు. ఈ నెల 17న నిర్వహించే బహిరంగ సభకు తంగళ్లపల్లి మండలం నుంచి 15 వేల మంది తరలివచ్చేలా చూడాలని పార్టీ నేతలకు సూచించారు. మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు లక్ష్యంమేరకు జనసమీకరణ చేయాలన్నారు. సమావేశంలో ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి, పీఏసీఎస్ చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మండలాధ్యక్షుడు వేణుగోపాలరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకట్రావు, వైస్‌ఎంపీపీ జంగిటి అంజయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ రాజిరెడ్డి, పుర్మాణి రాంలింగారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, నాయకులు సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, పడిగెల రాజు, సత్యనారాయణరెడ్డి, విజయేందర్‌రెడ్డి, రవీందర్, అంతయ్య, రాంరెడ్డి, రామాగౌడ్, బాలయ్య, రాజయ్య, మహేశ్, మహేందర్, తిరుపతిరెడ్డి, మహేశ్, కిషన్, సంతోష్‌గౌడ్, దేవేందర్ ఉన్నారు.

# బతుకునిచ్చిన రామన్నకు భారీ మెజార్టీనిస్తాం

- కేటీఆర్‌కు మద్దతుగా పాలిస్టర్ అసోసియేషన్ ఏకగ్రీవ తీర్మానం



సమావేశంలో మాట్లాడుతున్న పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు మండల సత్యం

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 13: బతుకమ్మ చీరెల తయారీ ఆర్డర్లతో సిరిసిల్ల నేతన్నలకు బతుకునిచ్చిన మంత్రి కేటీఆర్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీనిస్తామని సిరిసిల్ల పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు మండల సత్యం పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పాలిస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో, అమాత్యుడు రామన్న చొరవతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు మహర్దశ వచ్చిందని తెలిపారు. నేతన్నకు ఎన్నో రకాలుగా తోడ్పాటును అందిస్తున్న కేటీఆర్‌కు మద్దతు తెలుపుతూ సిరిసిల్ల పాలిస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు వెల్లడించారు. ప్రధాన కార్యదర్శి వెల్దండి దేవదాస్ మాట్లాడుతూ, నేతన్నల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలుస్తామన్నారు. మంత్రి కేటీఆర్‌కు భారీ మెజార్టీ అందించేందుకు తామంతా కృషి చేస్తామన్నారు. ఈ నెల 17న సిరిసిల్లలో నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేస్తామని తెలిపారు. సమావేశంలో బూట్ల నవీన్‌కుమార్, పోరండ్ల మల్లేశం, శ్రీరాం సత్యం, దూడం శంకర్, గోవిందు రవి, దూస భూమయ్య, గాజుల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.